# బీజింగ్ లో జరిగిన మూడవ రౌండ్ భారత్-చైనా వ్యూహాత్మక ఆర్థిక చర్చా సమావేశము (ఎస్ఈడి)

మార్చ్ 18, 2014

భారత్-చైనా వ్యూహాత్మక ఆర్థిక చర్చా సమావేశము యొక్క మూడవ రౌండ్ ఈ రోజు బీజింగ్ లో జరిగింది. చర్చలకు భారత్ ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ ఛైర్మన్ డా మొంటెక్ సింగ్ అహ్లువాలియా మరియు చైనా నేషనల్ డెవలప్మెంట్ మరియు రిఫార్మ్ కమిషన్ ఛైర్మన్ శ్రీ సు శఓషి సహధ్యక్షత వహించారు. భారత్ మరియు చైనా ల నుంచి వున్నతాధికారులు సమావేశములో పాల్గొన్నారు.

స్థూల ఆర్థిక విధానములో సమన్వయము మరియు ఇతర విషయములు మరియు సవాళ్లను ఎదుర్కొనే వుద్దేశ్యముతో, ద్వైపాక్షిక వ్యాపారము, పెట్టుబడులు మరియు ఆర్థిక సహకారము ఇంకా ప్రాంతీయ మరియు ప్రపంచ ఆర్థిక పరిస్థితులపై ఇరు పక్షాలు విస్తృత చర్చలు జరిపారు. రైల్వే రంగములో మౌలిక సదుపాయాలు, ఐటిషఎనర్జి మరియు ఆర్థిక రంగాలలో ద్వైపాక్షిక్స్ సహకారం వుండాలని నొక్కి చెప్పారు. ఐక్యరాజ్య సమితి, గ్రూప్-20 మరియు బిఆర్ఐసిఎస్ వంటి బహుపాక్షిక వేదికలలో ద్వైపాక్షిక సమన్వయాన్ని మరింత గట్టి పరచాలని రెండు పక్షాలు అంగీకరించాయి.

రైల్వే రంగములో, హెవి హాల్, స్టేషన్ల పునరాభివృద్ధి మరియు ప్రస్తుతం నడుస్తున్న రైళ్ల వేగాన్ని పెంచే విషయములలో స్పష్టమైన సహకార ఏర్పాట్లను పరిశీలించాలని ఇరు పక్షాలు అంగీకరించాయి. ఈ విషయములో అమలు విధివిధానాలను తయారు చేయుటకు నోడల్ ఏజెన్సీలను నియమించారు.

భారత్ లోని పరిశ్రమలలో మరియు పారిశ్రామిక ప్రాంతాలలో చైనీస్ కంపెనీల పెట్టుబడులను సులభతరం చేసేందుకు ఎస్ఈడిక్రింద ఓ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేయాలని రెండు పక్షాలు నిర్ణయించాయి.

చర్చల్లో, (1) సస్టెయినబుల్ అర్బనైజషన్ మరియు (2) ఇన్ఫర్మేషన్ మరియు కమ్యూనికేషన్స్ టెక్నాలజీ లో సహకారం పై మెమొరాండ ఆఫ్ అండర్స్టాండింగ్ లపై సంతకాలు జరిగాయి. చర్చల తదుపరి రౌండ్ కు ముందే సస్టెయినబుల్ అర్బనైజషన్ మరియు ఎనర్జి ప్లానింగ్ ల పై సంయుక్త స్టడీ పూర్తి చేయటానికి తయారు చేసిన కార్యాచరణ ప్రణాళి పై కూడా చర్చల్లో సంతకాలు జరిగాయి.

డా. మొంటెక్ సింగ్ అహ్లువాలియా చైనీస్ ప్రీమియర్ లీ కేకియాంగ్ ను రేపు బీజింగ్ లో కలుస్తారు. ఆయన చైనీస్ ఆర్ధిక శాఖలో, అస్సెట్స్ సూపర్విజన్ మరియు ఎడ్మినిస్ట్రేషన్ లో తన సహచరులను, మరియు చైనా డెవలప్మెంట్ బ్యాంక్ ఛైర్మన్ ను కలుస్తారు.

ఎస్ఈడిమొదటి రెండు రౌండ్లు సెప్టెంబర్ 2011 లో బీజింగ్ లో మరియు నవంబర్ 2012 లో న్యూ ఢిల్లీ లో జరిగినవి. నాలుగవ రౌండ్ వచ్చే సంవత్సరం భారత్ లో జరుగుతుంది.

న్యూ ఢిల్లీ
మార్చ్ 18, 2014